క్లుప్తంగా

జాయింట్ కలెక్టర్‌ను కలిసిన రేషన్ డీలర్లు

భువనగిరి : జాయింట్ కలెక్టర్ వీరారెడ్డిని బుధవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజయ్య, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, కార్యదర్శి రేపాక రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెండెం సత్యనారాయణ స్థాపించిన అమ్మ యాది ఫౌండేషన్ 13వ వార్షికోత్సవ కర పత్రాలను బుధవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న, మండల విద్యాధికారి టి.గోపాల్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, టి.ఉప్పలయ్య, భాస్కరాచారి, రాంప్రసాద్, హన్మంతు, అశోక్, వెంకటాచారి, మనోహర్, వల్లభాయ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వినతి

చౌటుప్పల్ : వరి, పత్తి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో డీఏం శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షుడు చీరిక సంజీవరెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, నాయకులు ఆకుల ధర్మయ్య, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, కొండె శ్రీశైలం, జక్కిడి గోపాల్‌రెడ్డి, సప్పిడి రాఘవరెడ్డి, చీరిక అలివేలు, యాదయ్య, సత్తిరెడ్డి, నందీశ్వర్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో గల మలక్‌పేట, కార్వాన్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సురేందర్ 100 మీటర్లు, 200మీటర్ల షార్ట్‌పుట్‌లో ద్వితీయస్థానం, లాంగ్‌జంప్‌లో తృతీయస్థానం, వాలీబాల్‌లో రోహిత్, పవన్ టీమ్ ప్రథమ స్థానంలో, వాలీబాల్‌లో నవీన్, రోహిత్, భాను, కబడ్డీలో సురేందర్, మల్లేశ్, ఖోఖోలో నవీన్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు పీడీలు హేమంత్‌కుమార్, సతీష్, ఏటీపీ శ్వేత, లక్ష్మి అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన గీత కార్మికుడు తంతరపల్లి నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్ , అంజయ్య, యాదగిరి, కొయ్యడ నర్సింహ, గడ్డం బాల్‌రాజు, మల్లేశ్, వెంకటేశం, పోచయ్య, కట్కూరి సత్యనారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఉంటూ..

- సేవాదృక్పథం చాటుకుంటున్న ర్యాకల శ్రీనివాస్



ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ (ఫైల్)

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవాదృక్పథకం చాటుకుంటున్నాడు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పలు కుటుంబాలకు దళితబంధు ఇప్పించి మన్ననలు పొందారు. అలాగే ఎవ్వరికీ ఆపద వచ్చినా ఆర్థి సహాయం అందజేస్తూ గ్రామస్తులకు అండగా నిలుస్తున్నారు. విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, వృద్ధులకు వైద్య సదుపాయం కల్పిస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ర్యాకల శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

సీపీఎం మండల కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలకేంద్రంలో మంగళవారం సీపీఎం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కార్యదర్శివర్గ సభ్యుడిగా రా జయ్య, తుర్కపెల్లి సురేందర్, వెంకటేశం, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కందడి సత్తి రెడ్డి ఎన్నికయ్యారు.

చెరువులకు జలకళ

- గోదావరి జలాల రాకతో చెరువులకు పూర్వ వైభవం
- అలుగుపోస్తున్న పలు గ్రామాల్లోని చెరువులు
- పెరగనున్న సాగు విస్తీర్ణం
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



అలుగుపోస్తున్న మల్లాపురం చెరువు

యాదగిరిగుట్ట రూరల్ : మల్లన్నసాగర్ జలాశయం నుంచి ఇటీవల గోదావరి జలాలు విడుదల చేయడంతో యాదగిరిగుట్ట మండలంలోని కొన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మల్లన్న సాగర్ నుంచి ఓటీ–2 కెనాల్ ద్వారా గంధమల్లకు విడుదల చేసిన గోదావరి జలాలు గొలుసుకట్టు కాలువల ద్వారా ఇటీవల యాదగిరిగుట్ట మండలాన్ని తాకాయి. దీంతో మండలంలోని గౌరాయపల్లి, కాచారం, మల్లాపురం, సాధువెల్లి చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నాయి. కరువు నేలలో గోదావరి నీళ్లు పరవళ్లు తొక్కుతుండడంతో అన్నదాతల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో యాదగిరిగుట్ట చెరువులోకి..

కాళేశ్వరం ప్రాజెక్టులో 15వ ప్యాకేజీలో భాగంగా బస్వాపురం రిజర్వాయర్‌కు వెళ్లే ఓటీ–2 కెనాల్ కాలువ నుంచి యాదగిరిగుట్ట మండలం జంగపల్లి గ్రామం వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను ఏర్పాటు చేసి యాదగిరిగుట్టకు గోదావరి జలాలను అందించడానికి అధికారులు కార్యచరణను సిద్ధం చేశారు. మరో రెండు వారాల్లో మండలంలోని జంగపల్లి, దాతర్‌పల్లి చెరువులతో వంగపల్లి, చొల్లేరు, మహబూబ్‌పేట చెరువులను గోదావరి జలాలతో నింపనున్నారు.

పెరగనున్న సాగు విస్తీర్ణం

మండలంలో 23 గ్రామ పంచాయతీలుండగా చిన్న, పెద్ద చెరువులు కలిపి 90 చెరువులు, చిన్నచిన్న కుంటలు ఉంటాయి. గోదావరి జలాలతో చెరువులతో పాటు కుంటలు నిండనుండడంతో భూగర్భ జలాలు పెరగనున్నాయి. వానాకాలంలో 17,502 ఎకరాలు సాగు చేయగా యాసంగిలో సుమారు 28వేల ఎకరాల వరకు సాగు చేసే అవకాశం ఉంది.

సంతోషంగా ఉంది



గోదావరి జలాలతో చెరువులు నిండుతుండం చాలా ఆనందంగా ఉంది. గతంలో వర్షాలు పడితేనే చెరువులు నిండే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు కాలువల ద్వారా గోదావరి జలాలు తీసుకొచ్చి.. ప్రతీ చెరువును నింపుతున్నారు. సాగు విస్తీర్ణం పెరిగి ఆర్థికంగా ఎదగడానికి ఆస్కారం ఉంది. గోదావరి జలాలతో సాగు నీటి కష్టాలు తీరనున్నాయి.

– తొలుపునూరి భిక్షపతి, రైతు, దాతర్‌పల్లి

గతంలో ఇబ్బందులు పడ్డాం



గతంలో చెరువులు ఎండిపోవడంతో ఇబ్బందులు పడ్డాం. వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే చెరువుల్లో చేప పిల్లలు వేసుకుని సాగు చేసేవాళ్లం. ఇప్పుడు గోదావరి జలాలతో చెరువులు నింపుతుండడంతో చెరువులు ఎండిపోయే అవకాశం ఉండదు. ఏడాదంతా చెరువుల్లో చెపలు పట్టుకుని జీవనం సాగించొచ్చు. చాలా సంతోషంగా ఉంది.

– గడ్డం పెద్దిరాజు, మహబూబ్‌పేట

సాగు నీటి కష్టాలు తీరనున్నాయి



గతంలో సాగు నీరు లేక వ్యవసాయం చేసుకోలేక పోయాం. కొంతమంది రైతులు తమ భూములను అమ్ముకున్నారు. ఇప్పుడు ప్రతిగ్రామంలో చెరువులు గోదావరి జలాలతో నింపుతుండడం సంతోషంగా ఉంది. గోదావరి జలాలను తీసుక రావడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నాం.

– కాల్నె భాస్కర్ ,దాతర్‌పల్లి

సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



రైతు ఇంట్లో నిల్వ చేసిన పత్తిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్ : సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చీమలకొండూర్ గ్రామంలో రైతుల ఇళ్లలో సేకరించి ఉంచిన పత్తిని పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, సభ్యులు రాగుల పోశయ్య, కిష్టయ్య, పల్లెర్ల బాలస్వామి, కర్కి బాలరాజు, సత్తయ్య, సోములు, శ్రీశైలం, కిష్టయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

బీబీనగర్: మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–1, 2 ఆధ్వర్యంలో బుధవారం దివాళి విత్ మై భారత్–2024 కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండమడుగు ట్రాఫిక్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. అలాగే బీబీనగర్ ఎయిమ్స్‌లో రోగులను ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సేవలందించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. అనంతరం కాలేజీ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నిరూప, ట్రాఫిక్ పోలీస్ కేశవ, ఎయిమ్స్ డాక్టర్ విశాఖ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పావని, ప్రతిభ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆవులను తరలిస్తున్న డీసీఎం పట్టివేత

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా ఆవులను తరలిస్తున్న డీసీఎంను పోలీసులు పట్టుకున్నారు. వివరా ల ప్రకారం.. మండలంలోని పంతంగి టోల్‌ప్లాజావద్ద బుధవారం తనిఖీలు నిర్వహిస్తుండగా హైదరాద్రాబాద్‌లోని బహదూర్‌పురా కబేళాకు 61ఆవులను తీసుకుని వెళ్తున్న డీసీఎం వాహనాన్ని పట్టుకున్నారు. ఆవులను తరలిస్తున్న నల్లగొండ జిల్లా న కిరేకల్ పట్టణం పన్నాలగూడ కు చెందిన డీసీఎం డ్రైవర్ ఎండీ.అన్వర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

భువనగిరి: ప్రజల పై విద్యుత్ చార్జీల భారం పడకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మాజీ మన్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నర్సింహ, బాలరాజ్, ప్రకాష్, రత్నరాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు



భువనగిరి : టపాసులు కాల్చుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆలేరురూరల్ : స్వీట్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేయాలనుకున్న విద్యుత్ చార్జీల భారాన్ని ఆపడంలో విజయం సాధించడంపై బీఆర్‌ఎస్ శ్రేణులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పోరాటంతోనే ప్రజల పై రూ.18500 కోట్ల విద్యుత్ చార్జీల భారం తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కమిటిల అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు రమేష్, బబ్లూ, సుభాష్,పాండు, భిక్షపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పోరాటంతోనే తప్పిన విద్యుత్ చార్జీల పెంపు

ఆలేరురూరల్: బీఆర్‌ఎస్ పోరాటంతోనే ప్రజలకు విద్యుత్ చార్జీల పెంపు ముప్పు తప్పిందని, ఇది ముమ్మాటికీ బీఆర్‌ఎస్ పార్టీ విజయమేనని ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఆలేటి అరుణ, సముద్రాల కుమార్, పూల శ్రవణ్, మధు, అంజన్ కుమార్, షరాబు సంతోష్, ఐలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్‌ఎస్ ధ్యేయం

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్‌ఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ అన్నారు. కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోపాలనే ప్రయత్నాన్ని ఆపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం స్వీట్లు పంపిణీ చేశారు. సమావేశంలో బాల్ నర్సింహ, కూర వెంకటేష్,మాజీ ఉప సర్పంచ్ భరత్, కుక్కదువ్వ ఉపేందర్, శ్రీకాంత్ గౌడ్, ఉప్పలనర్సింహ రెడ్డి, జింక నరేందర్, బాల్‌రాజ్, రామిడి రాంరెడ్డి,ఎలబోయిన జంగయ్య ,రామకృష్ణ సత్యనారయణ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదు

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ బీఆర్‌ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ చార్జీల పెంపు కుట్ర ను బీఆర్‌ఎస్ అడ్డుకుందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, పేరబోయిన సత్యనారాయణ, ఆవుల సాయి, సతీష్‌యాదవ్, ఆరె శ్రీధర్, బండ రామస్వామి, స్వామి, చందు, నర్సింగ్, క్రాంతి, రాజశేఖర్ తదితరులున్నారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే చేయాలి



వలిగొండ : సర్వేపై ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



ఆత్మకూరు(ఎం) : శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి



మోత్కూరు: సమావేశంలో పాల్గొన్న అధికారులు



భువనగిరిరూరల్ : సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్న జెడ్పీ సీఈఓ

వలిగొండ : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర కుటుబం సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల వారిగా చేపట్టాల్సిన సర్వే అంశాలను వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాధరావు, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ కేదారేశ్వర్, భాస్కర్, వినోద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనే సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు బుధవారం భువనగిరి మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈఓ శోభారాణి హాజరై సూచనలు చేశారు. సర్వే రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో ఇంటి సంఖ్య, కుటుంబాలను గుర్తించి ఇంటింటికి స్టిక్కర్లు వేయాలని సేచించారు. మలివిడత సర్వేలో కుటుంబ సభ్యుల వ్యక్తిగత, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలకు సంబంధించిన వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినకర్, ఎంపీఎస్‌ఓ బాలనర్సయ్య, పీఆర్ ఏఈ రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పగడ్బందీగా కుటుంబ సర్వే చేయాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. సమగ్ర ఇంటి సర్వేలో భాగంగా నవంబర్ 1నుంచి 3వతేదీ వరకు గృహాలను గుర్తించాల్సి ఉంటుందన్నారు. 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. సర్వేలో ఇంటి యజమాని చెప్పిందే రాయాలని సూచించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వి. రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, సూపరిండెంట్ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగు పర్చడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయడానికి ప్రభుత్వం ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి వివరాలతో సర్వేను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ. నిరంజన్‌వలి, ఎంఎస్ఓ జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కులగణనపై ఎన్యూమనేటర్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, తహసీల్దారు శ్రీనివాస్‌రావు, ఎంఈఓ రోజారాణి, ఏఎస్ఓ శారద,ట్రైనర్ దినేష్, పంచాయతీల ప్రత్యేక అధికారులు, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కుటుంబ సభ్యులను నేరుగా కలిసి సర్వే వివరాలను పక్కాగా సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రావూఫ్‌అలీ, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎసీడీపీఓ సమీరాబేగం,మాస్టర్ ట్రైనర్ ఉయ్యాల భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

అడ్డగూడూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపటనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సర్వేను పై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకరయ్య మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుంచి 3వ తేది వరకు సర్వే చేయాల్సిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 6వ తేది నుంచి సర్వే ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కృష్ణ, ఎంపిఓ ప్రేమలత, సూపరింటెండెంట్, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, ఏసీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వే శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా సర్వే చేపట్టాల్సిన అంశాలను ఎన్యుమరేటర్లకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, ఎంపీఓ మాజిద్, ఆర్ఐలు వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం: సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతి కుమార్



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్



భూదాన్‌పోచంపల్లి : ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్

పలు పాఠశాలల్లో దీపావళి వేడుకలు



ఆత్మకూరు(ఎం): దీపావళి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో క్రాకర్స్ కాలుస్తున్న చిన్నారులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో బుధవారం దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దీపావళి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిన్సిపాల్ పావని కోటేశ్వరి, సిబ్బంది యాదగిరి, రజిత, వైష్ణవి, విజయ, నాగమణి, లావణ్య, అశ్విని, నాగలక్ష్మి, మోహరాజ్, భవాని, మౌనిక, సింధుజా, వెంకటేష్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు పాఠశాలల్లో బుధవారం దీపావళి పర్వదిన వేడుకలు నిర్వహించారు. ట్రినిటీ హైస్కూల్, చందన స్కూల్‌లో ప్రత్యేక పూజలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రాకర్స్ కాల్చారు. చందన స్కూల్‌లో ఏర్పాటు చేసిన నరకాసురుడి ప్రతిమను విద్యార్థులు కాల్చారు. ఈ కార్యక్రమాల్లో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేయిస్తున్న ఐకేపీ అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

రామన్నపేట : మండలవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రారంభంకాకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 29న సాక్షి దినపత్రికలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం రాంప్రసాద్, సీసీ మహేష్, కమిటీసభ్యులు రేణుక,అనిత, జయమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

భువనగిరి రూరల్ : మండలంలోని వాత్సల్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దలిపల్లి నవీన్ కుమార్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ బి.వెంకట్ రెడ్డి, ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, కక్కెర్ల రామకష్ణ, గొగురి వెంకటేశ్, సరుగు కరుణాకర్, బేతాల నర్మద, ప్రతిభ, పరమేశ్వరి పలువురు విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

రామన్నపేట : ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని మండల ఉద్యానవన అధికారి కె.కవిత అన్నారు. బుధవారం కొమ్మాయిగూడెం రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటసాగు చేసిన నాలుగేళ్ల నుంచి 30సంవత్సరాల వరకు దిగుబడి పంట దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకన్న, డీసీఓ ప్రవీన్, పీఎంఓ శ్రీరాం, ఫీల్డ్‌ఆఫీసర్ ప్రశాంత్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు



వలిగొండ: మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం): పౌర హక్కులకు భంగం కలిగించొద్దని ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని సమస్యలను పలువురు నాయకులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి వినోద్, పీల్డ్ అసిస్టెంట్ ఇస్తారి, వీఓఏ సురమాంబ తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

వలిగొండ : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వేములకొండలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ మనోహర్, ఏఎస్సై జాఫర్, పంచాయతీ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు, ఆర్టీసీ బస్సు ఢీ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ధర్మోజిగూడెం గ్రామ స్టేజీ వద్ద బుధవారం ఉదయం విజయవాడ –హైదరాబాద్ జాతీయ రహదారిపై రెండు కార్లు, ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఓ కారు ధర్మోజిగూడెం గ్రామ స్టేజీ వద్దకు రాగానే హైవేపై కుక్క అడ్డు రావడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో కారును వెనుక నుంచి వస్తున్న మరో కారు ఢీకొట్టింది. ఈ కారును వెనుక నుంచి హైదరాబాద్‌లని మియాపూర్–1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలు కాగా, కారు ముందుభాగం, వెనక భాగం దెబ్బతింది. ఆర్టీసీ బస్సు ముందు భాగం దెబ్బతింది. ఈ ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

సీసీరోడ్డుకు మోక్షం



బస్టాండ్ ఆవరణలో చేపట్టిన సీసీరోడ్డు పనులు

సాక్షి ఎఫెక్ట్..

రామన్నపేట : రామన్నపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎట్టకేలకు మోక్షం లభించింది. బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై ఆరు నెలలు గడుస్తున్న పనులు ప్రారంభించకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 15న సాక్షి దినపత్రికలో నిధులున్నా..పనులు సున్నా అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు పనులు మొదలు పెట్టారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సాక్షి దినపత్రికకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.